క్లుప్తంగా

ఘనంగా మరిడిమాంబ పండగ


ప్రత్యేక అలంకరణలో రాజాం మరిడిమాంబ అమ్మవారు

బుచ్చెయ్యపేట: మండలంలోని రాజాం మరిడి మాంబ పండగకు భక్తులు పోటెత్తారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో అమ్మవారి పండగ జరిపించడం ఆనవాయితీ. రాజాం, తైపురం, నీలకంఠాపురం, చిట్టియ్యపాలెం నాలుగు గ్రామాల ప్రజలు ఉమ్మడిగా అమ్మవారి పండగ జరిపిస్తారు. గురువారం ఉదయం అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులుతీరారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. బుచ్చెయ్యపేట ఎస్‌ఐ శ్రీనివాసరావు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల్ని అలరించాయి.

కార్తీక పౌర్ణమి పూజలకు ముస్తాబైన శివాలయాలు


ప్రత్యేక అలంకరణలో చోడవరం శ్రీ స్వయంభూ గౌరీశ్వర స్వామి

చోడవరం: కార్తీక పౌర్ణమి పూజలకు స్థానిక శ్రీస్వయంభూ గౌరీశ్వరాలయానికి వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోవాడ శివాలయం, గవరవరంలో మూడునందుల శివాలయం, జుత్తాడలో కొలువైన స్ఫటికలింగానికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. వెంకన్నపాలెం కాశీవిశ్వేశ్వర, సాయిబాబా ఆలయ సమాహార ప్రాంగణంలో భక్తులు పూజలు చేసి సమారాధనలు నిర్వహించుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కె. కోటపాడు: ఎ. భీమవరంలో సంఘమిత్ర ఆధ్వర్యంలో గురువారం ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 126 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వీరిలో 29 మందికి శస్త్ర చికిత్సలు అవసరంగా గుర్తించి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సంఘమిత్ర రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి బొంతు మంగవతి, గ్రామ సర్పంచ్ తర్రా సన్యాసమ్మ, సమన్వయకర్త స్వాములు, ఆప్తాల్మిక్ సిబ్బంది సిద్ధు, అశోక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎ. కొత్తపల్లి గ్రామసభకు 141 అర్జీలు

దేవరాపల్లి: మండలంలోని ఎ. కొత్తపల్లిలో రీసర్వే రెవెన్యూ గ్రామ సభ స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ అధ్యక్షతన గురువారం జరిగింది. సభలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ గఫర్, మండల సర్వేయర్ జి. గోవిందరాజు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 141 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, ఉప సర్పంచ్ పండూరు సరువునాయుడు, స్థానిక వీఆర్వో ఈర్లె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొంకసింగి గ్రామంలో..
గొలుగొండ: కొంకసింగి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 25 మంది రైతులు భూ సమస్యలపై ఫిర్యాదులు చేశారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఎస్‌కేతో క్యాన్సర్ గుర్తింపు

నాతవరం: క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించి నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయని ఆర్‌బీఎస్‌కే ప్రాజెక్టు అధికారి డాక్టరు ప్రశాంతి అన్నారు. మండల కేంద్రంలో గురువారం రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచితంగా క్యాన్సర్ పరీక్షల పోస్టరును సచివాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాతవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. ప్రసన్న, నాతవరం-1 ఎంపీటీసీ సభ్యురాలు కరక రేణుక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


నాతవరంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు


మల్లంపాలెం పాఠశాలలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు


కె.జె.పురం-1 అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం


ఎ. కొత్తపల్లిలో విద్యార్థులతో ఎంపీపీ బుల్లిలక్ష్మి, హెచ్‌ఎం స్వర్ణలత

నేటి బాలలే రేపటి పౌరులు

పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

- ఘనంగా బాలల దినోత్సవం
- ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు


డ్యాన్స్ చేస్తున్న శాంతినికేతన్ విద్యార్థులు

నర్సీపట్నం: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో స్థానిక సిటీక్లబ్‌లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు డి.గోపీనాథ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాక్సింగ్ క్రీడాకారిణి బొంతు మౌనికను ఎంఈవో నాగేంద్ర, ప్రముఖ వ్యాపారి వెలగా నారాయణరావు, డి.గోపీనాథ్ సత్కరించారు. ప్రతిభా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పీఆర్‌టీయూ నాయకులు అల్లు అప్పారావు, ఎ.వరహాలనాయుడు, జి.వి.రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మాడుగులలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న న్యాయవాదులు ప్రసాదరావు, మోహన పాత్రుడు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన..
నాతవరం: మండల కేంద్రంలో హెల్పింగ్ అర్బ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించి ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. మన్యపురట్ల హైస్కూల్లో రాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చమ్మచింతలో శ్రేయోభిలాషి సంస్థ వ్యవస్థాపకుడు నానాజీ బాలలకు పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సాహకాలు అందించారు.

మల్లంపాలెం ప్రాథమిక పాఠశాలలో..
కె.కోటపాడు: మల్లంపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె.శాంతి ఆధ్వర్యంలో గురువారం నెహ్రూ జయంతి జరిపారు. పాఠశాల విద్యార్థి వేసిన నెహ్రూ వేషం అందరినీ ఆకట్టుకుంది.


ఫేస్‌బుక్, వాట్సాప్‌కు దూరంగా ఉండాలని వివరిస్తూ విద్యార్థుల ప్రదర్శన

అంగన్‌వాడీ కేంద్రంలో..
మాడుగుల రూరల్: కె.జె.పురం-1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త పి. చంద్ర ఆధ్వర్యంలో నెహ్రూకు నివాళులు అర్పించారు. చిన్నారులు, వారి తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు. కేంద్రంలో చదువుతున్న జెసికా పుట్టిన రోజు నిర్వహించారు.

కె.జె.పురం హైస్కూల్లో..
కె.జె.పురం హైస్కూల్లో నెహ్రూకు ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల హెచ్‌ఎం వి. దాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎ. కొత్తపల్లి హైస్కూల్లో..
దేవరాపల్లి: ఎ. కొత్తపల్లి హైస్కూల్లో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి, స్థానిక హెచ్‌ఎం వై. స్వర్ణలత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.


చోడవరం రూరల్ : బాల నెహ్రూ సమక్షంలో బాలికల ప్రదర్శన

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..
మాడుగుల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు శ్రీనాదు ప్రసాద్, ప్రసాద్‌పాత్రుడు నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనాథరావు, కోర్టు సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో..
చోడవరం రూరల్: గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి.జె.సుందర్ సింగ్ సారథ్యంలో బాలల దినోత్సవం జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు ఎ.రవిశంకరరావు, ఎ.ఎ స్.కృప, పి.డి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా..
కె.కోటపాడు: కె.కోటపాడు అయ్యన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవం వినూత్నంగా నిర్వహించారు. పండ్ల వల్ల కలిగే మేలును వివరిస్తూ, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి వల్ల కలుగుతున్న చెడును తెలియజేస్తే పండ్లు, ఫేస్‌బుక్, వాట్సాప్ ఆకృతి దుస్తుల్లో అలరించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్, ప్రిన్సిపాల్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక


మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని నర్సీపట్నానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ లక్ష్మీకాంత్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా పరదేశమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ


అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న బూడి, అమర్‌నాథ్, ధర్మశ్రీ

చీడికాడ: మండలంలోని బైలపూడిలో నూతనంగా నిర్మించిన శ్రీ పరదేశమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నసమారాధనలో అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. వారి వెంట ఎంపీపీ కురచా జయమ్మ, బుచ్చయ్యపేట జెడ్పీటీసీ దొండా రాంబాబు, సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యూత్ అధ్యక్షుడు స్వామినాయుడు, చోడవరం మాజీ జెడ్పీటీసీ బొడ్డేడ సూర్యనారాయణ, ఈశ్వరరావు, దేవినాయుడు, నాని, తారకేసు, సన్యాసినాయుడు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి


గిరిజనులతో కలిసి నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకుడు నరసింహమూర్తి


నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

మాడుగుల: మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని, పెరిగిన నిత్యావసర సరకుల ధరలు తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి ఇరటా నరసింహమూర్తి డిమాండ్ చేశారు. మండలంలో శంకరం సచివాలయం ఎదుట గిరిజనులతో ఏర్పాటు చేసిన శాంతియుత నిరసనలో పాల్గొన్నారు. విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులకు ప్రోత్సాహకాలు అందజేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ సభ్యులు కొర్రా దేవదాసు, ఉండూరు ఈశ్వరరావు, శౌలం చంద్రశేఖర్, శౌలం వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో..
నర్సీపట్నం:నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు రుత్తల శంకరరావు, అడిగర్ల రాజు ఎల్.గౌరీ, కె.వి.సూర్యప్రభ, ఈశ్వరరావు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడులో..
కె.కోటపాడు: సీపీఎం నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తహసీల్దార్ భాగ్యావతికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు రొంగలి ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోనాంలో ..
చీడికాడ: కూటమి ప్రభుత్వ వైఖరిపై సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో కోనాంలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి ఆర్.దేముడునాయుడు, బి.రాజుబాబు, ఎస్.నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు ఆర్.మంగమ్మ, రామలక్ష్మి, రాజలక్ష్మి, నూకాలమ్మ, బిస్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధమవుతున్న 108 ఉద్యోగులు


తహసీల్దార్ రామారావుకు వినతిపత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

నర్సీపట్నం: ఈనెల 25లోపు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పట్టేందుకు 108 సిబ్బంది సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా గురువారం తహసీల్దార్ రామారావుకు సమ్మె నోటీసు ఇచ్చారు. 108ను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, నాలుగేళ్లుగా చెల్లించాల్సిన ఇంక్రిమెంట్లు, ఏరియర్స్, ఈఎల్ డబ్బులు అరబిందో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, చనిపోయిన ఉద్యోగులకు రూ.20 లక్షలు బీమా కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

బుచ్చెయ్యపేట మండలంలో..
బుచ్చెయ్యపేట: బుచ్చెయ్యపేట మండలం 108 వైద్య సిబ్బంది తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మికి గురువారం వినతిపత్రం అందించారు. సిబ్బంది బి. కుమార్‌స్వామి, ఎం. శ్రీనివాసరావు, ఎండీ ప్రసాద్, పి. ప్రవీణ్‌కుమార్, వెంకునాయుడు పాల్గొన్నారు.

108 సిబ్బంది సమ్మెబాట..
మాడుగుల రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో, తహసీల్దారు కొంకి అప్పారావు, రమాదేవికి మాడుగులలో 108 ఉద్యోగులు గురువారం వినతిపత్రం అందజేశారు.

దేవరాపల్లిలో..
దేవరాపల్లి: స్థానిక తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజుకు 108 ఉద్యోగులు గురువారం వేర్వేరుగా సమ్మె నోటీసు అందజేశారు. 108 పైలెట్లు వై. దేముళ్లు, బి.ఎస్. నాయుడు, ఈఎంటీలు జి. ఈశ్వరరావు, పి. దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంటలో..
రోలుగుంట: ఈ నెల 25 నుంచి సమ్మెలో పాల్గొంటామని స్థానిక తహసీల్దారు నాగమ్మకు 108 ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేసారు. మణికంఠ, సురేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత..
నాతవరం: తమ సమస్యల పరిష్కారం కోరుతూ 108 ఉద్యోగులు గురువారం తహసీల్దార్ ఎ.వేణుగోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ నాయకుడు ప్రసాద్, 108 ఉద్యోగులు ఉన్నారు

సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష సమ్మె..
మాకవరపాలెం: సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష సమ్మె తప్పదని 108 వాహన సిబ్బంది స్పష్టం చేశారు. ఎంపీడీవో సీతామహాలక్ష్మి, డీటీ సోమశేఖర్‌కు వినతిపత్రాలు అందజేశారు.25లోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష సమ్మె చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమ్మెలోకి 108 ఉద్యోగులు..
కె.కోటపాడు: సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక తహసీల్దార్, ఎంపీడీవోలకు 108 ఉద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. జిల్లా జనరల్ సెక్రటరీ వర్రి శ్రీరామ్మూర్తి, బండారు నరసింహమూర్తి, అవతారం, కిల్లి సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప అంబలం పూజ

దేవరాపల్లి: మండల కేంద్రం దేవరాపల్లిలో బుధవారం రాత్రి కొల్లి సురేష్ దంపతుల సహకారంతో అయ్యప్ప స్వామి అంబలం పూజ అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రమౌళి గిరి నాగేశ్వరరావు శర్మ, గురుస్వామి కొప్పాక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన పూజలో అయ్యప్ప శరణు ఘోషమార్మోగింది.

షిర్డీ సాయినాథుని ఆలయానికి శంకుస్థాపన

మాడుగుల రూరల్: మండలంలోని ఎం. కోడూరులో నూతనంగా నిర్మించనున్న శ్రీ షిర్డీ సాయినాథుని ఆలయ నిర్మాణానికి గురువారం స్థానికులు రాపర్తి సూర్యనారాయణ, సత్యవతి దంపతులు భూమి పూజ చేశారు. పడాల వారి వీధిలో ఈ ఆలయం నిర్మించనున్నారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనాధు శ్రీనివాసరావు, పడాల అప్పలనాయుడు, కొప్పు వెంకట్రావు, మాజీ సర్పంచ్ పడాల చిట్టిబాబు, చాణక్య, పడాల యూత్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్తుల సహకారంతో ఈ ఆలయం నిర్మిస్తున్నారు.

ప్రణాళికతోనే ప్రగతిపథంలో పంచాయతీలు

దేవరాపల్లి: పంచాయతీలను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులతో కలిసి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దేవరాపల్లి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో ఎం.వి. సువర్ణరాజు అధ్యక్షతన గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యాలయ పరిపాలన అధికారి డి.లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జామి అప్పారావు, సర్పంచ్‌లు దాడి జగన్, గూడెపు రాము, గంధం రామకృష్ణ, చల్లా లక్ష్మి, గొర్రుపోటు సుధారాణి, ఎంపీటీసీ సభ్యుడు పంచాడ సింహాచలంనాయుడు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- వేడుకగా గ్రంథాలయ వారోత్సవాలు


నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈవో నాగేంద్ర తదితరులు

నర్సీపట్నం: స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను ఎంఈవో నాగేంద్ర జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.త్రిమూర్తులరెడ్డి, లైబ్రేరియన్ దమయంతి మాట్లాడుతూ మనిషి చదవడం మానేస్తే..పెరగడం మానేస్తాడన్న నెహ్రూ మాటలను విద్యార్థులు గుర్తుపెట్టుకోవాలన్నారు. విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, విశ్రాంత లైబ్రేరియన్ జి.మురళీకృష్ణ, విశ్రాంత హెచ్‌ఎం కె.వి.సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథ పఠనంతో ఉజ్వల భవిత..
మాడుగుల: స్థానిక గ్రంథాలయంలో ఘనంగా వారోత్సవాలను గ్రంథాలయ అధికారి వై. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. విద్యార్థులకు బాలల దినోత్సవం గురించి వివరించారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, మోదకొండమ్మ కమిటీ సభ్యులు దేవరాపల్లి శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చౌడువాడ శాఖా గ్రంథాలయంలో..
కె.కోటపాడు : చౌడువాడ శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు ఘనంగా జరిగాయి. లైబ్రేరియన్ ఎం.పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కె.జె.పురం శాఖా గ్రంథాలయంలో..
మాడుగుల రూరల్: కె.జె.పురం శాఖా గ్రంథాలయంలో ఘనంగా వారోత్సవాలు నిర్వహించారు. హైస్కూలు ఉపాధ్యాయులు ఎస్. జగన్మోహన్, జి. వెంకట్రావు, గ్రంథాలయ అటెండర్ వి.శృతి, సిబ్బంది అప్పలనర్సమ్మ, దోని చిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న చిన్నారులు


చౌడువాడ గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

మాకవరపాలెం గ్రంథాలయంలో..
మాకవరపాలెం: స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం నెహ్రూ చిత్ర పటానికి గ్రంథాలయ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేజీబీవీ పాఠశాలలతో పాటు ఇతర పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో హెచ్‌ఎం రాము బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేయించారు. గౌతమి లలిత కళాశిక్షణ కేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు రంగరాజు, శేషగిరిరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ గ్రంథాలయంలో..
చీడికాడ: మండల కేంద్రం చీడికాడ గ్రంథాలయంలో ఎంఈవోలు జొంజుబాబు, రమణ వారోత్సవాలను ప్రారంభించారు. పిల్లలచే మ్యూజికల్ చైర్ ఆడించారు. లైబ్రేరియన్ జోగీశ్వరి, ఉపాధ్యాయులు మల్లేశ్వరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఉన్నతికి ఉపకరించేది పుస్తకమే..
చోడవరం రూరల్: వ్యక్తి ఉన్నత స్థితికి చేరుకోవడానికి పుస్తకం ఎంతగానో ఉపకరిస్తుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డి. మాల్యాద్రి, వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి.వి.సత్యవతి, ఉపన్యాసకులు జ్యోతి, మల్లిబాబు, రత్నభారతి తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట గ్రంథాలయంలో..
రోలుగుంట: స్థానిక గ్రంథాలయంలో ఘనంగా వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు కుర్చీ ఆట ఆడించారు. గ్రంథ పాలకురాలు వరలక్ష్మి, హైస్కూలు హెచ్‌ఎం ప్రసాదరావు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాకవరపాలెం గ్రంథాలయంలో చదరంగం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


మాట్లాడుతున్న ఎంఈవోలు


మాట్లాడుతున్న చోడవరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్


బుచ్చెయ్యపేట గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళర్పిస్తున్న విద్యార్థులు

గ్రంథాయలంలో బాలల దినోత్సవం..
గొలుగొండ: గొలుగొండ గ్రంథాలయంలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం గొప్పతనం గురించి గ్రంథాలయ అధికారి రాజుబాబు విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట గ్రంథాలయంలో..
బుచ్చెయ్యపేట: బుచ్చెయ్యపేట గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. లైబ్రేరియన్ వి. కృష్ణారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఎంఎల్‌సీ అభ్యర్థిని గెలిపించాలి

చోడవరం రూరల్: రానున్న శాసన మండలి ఎన్నికల్లో యూటీఎఫ్ బలపరిచిన, మండలి ప్రతినిధిగా పోటీ చేస్తున్న కె.విజయగౌరిని గెలిపించాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు వి.వి.శ్రీలక్ష్మి కోరారు. గురువారం మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులచే సభ్యత్వాలు నమోదు చేయించారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడంలో కృషి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవడం ద్వారా ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చుకోవడానికి వీలవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. యూటీఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి రాపేటి రామకొండలరావు, కార్యదర్శి కె.చంద్రరావు, మండల శాఖ అధ్యక్షుడు కె.రామచంద్రరావు, గౌరవ అధ్యక్షుడు వేగి సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

పాఠశాల లైబ్రరీకి పుస్తకాల అందజేత

చీడికాడ: మండలంలోని తురువోలు ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో రూ. 30 వేలు విలువ గల వివిధ పుస్తకాలను ఎంపీటీసీ సభ్యుడు బీళ్ల కోటేశ్వరరావు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డు శ్రీరామమూర్తి చేతుల అందించినట్లు హెచ్‌ఎం రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జి.పి.ఎ.నాయుడు, శేషు తదితరులు పాల్గొన్నారు.